# మే16న సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ మేళ

**మెదక్ అర్బన్, మే12 ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్‌బీ ప్రోగ్రామ్ కొరకు 2022-23 ఎంపీసీ/ఎంఈసీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 16వ తేదీన మంగళవారం ఉదయం 9.30 గంటలకు మెదక్ పట్టణంలోని ప్రభుత్వం జూనియర్ కాలేజీలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో 2022-23 ఎంపీసీ/ఎంఈసీలో 75% ఓవరాల్ గాను, 60% మార్కెల మ్యాథమెటిక్స్‌లో పొందిన అర్హులైన అభ్యర్థులు బీఐటీ.లైవై/హెచ్‌సీఎల్‌టీబీ-తెలంగాణ లింక్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాలన్నారు. పదవ తరగతి పాస్ సర్టిఫికెటన నకలు, ఇంటర్మీడియట్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు నకలు, ఒక ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్‌తో డ్రైవ్ స్థలానికి హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు హెచ్‌సీఎల్ ప్రతినిధి సెల్‌ఫోన్ నెంబర్లు 8074065083, 9493553821లలో సప్రందించాలని పేర్కొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్

**ఝరాసంగం, మే 12, ప్రభాతవార్త:** మద్యం మత్తులో సెల్‌ఫోన్ పోయిందన్న భాదలో యువకుడైన ఆటో డ్రైవర్ లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న గంగాపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం... గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ శివకుమార్ (32) ఆటోను తోలుతూ హైద్రాబాద్‌లో తన పిల్లాపాపలతో జీవనాన్ని సాగిస్తున్నాడన్నారు. శివకుమార్ మద్యానికి బానిసగా మారిపోవడంతో గత నెల రోజుల క్రితం భార్య పిల్లలతో స్వగ్రామానికి చేరుకుని ఇక్కడే ఆటోను తోలుతూ జీవస్తున్నాడన్నారు. ఇటీవల తనకు చెందిన ఖరీదైన సెల్ ఫోన్‌కు పోగొట్టుకున్నాడని, సెల్ పోయిందన్న బాధతో తాగడం మరీ అధికం అయిందని, ఈ నెల 10వ తీరీఖున రాత్రికి ఇంట్లో భోజనం చేసి అందరు నిద్రకు ఉపక్రమించారన్నారు. 11వ తారీఖు తెల్లవారు జాము 4 గంటల ప్రాంతంలో శికుమార్ భార్య సంతోషి ఇంటి బయటికి వచ్చి చూడగా వరండాలో స్లాబ్ కొండికి లుంగీతో ఉరివేసుకున్నాడన్నారు. మృతుడి తల్లి పెద్దదొడ్డి నర్సమ్మ ఫర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్‌రెడ్డి వివరించారు.



వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో మాట్లాడుతున్న సీపీ శ్వేత

# ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలి : సిపి శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని తక్షణ సేవలు అందించాలని సీపీ శ్వేత పోలీసు అధికారులు, సిబ్బందిని అదేశించారు. జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీసు స్టేషన్‌ను శుక్రవారం ఆమె సందర్శించి పోలీసుల పనితీరు, రికార్డులను పరిశీలించి పోలీసు చుట్టూ ఉన్న పరిసరా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళాల అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. వర్టికల్ వారిగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. రౌడీలు, కేడీలు, అనుమానితులు, సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో పాత నేరస్తులను తనిఖీ చేయాలన్నారు. సమన్వయంతో విధులు నిర్వ హించి నేరాల సంఖ్యను తగ్గించాలన్నారు. 5ఎస్ ఇంప్లిమెం టేషన్‌ని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. పోలీసు అధికారులు సిబ్బంది సమస్యలను పోలీసు స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈఎంఆర్ఐ శిక్షణ పొందిన 8 మంది పట్టణ యువకులు, వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసు కుని బాధితునికి అప్పగించారు. అమె ఏసీపీ చల్లా దేవరెడ్డి, సీఐ బిక్షపతి, ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పెండింగ్ బిల్లు వెంటనే చెల్లించాలి

**కలెక్టరేట్ ఎదుట సర్పంచ్‌లు ఆందోళన**



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న సర్పంచ్‌లు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
గ్రామాభివృద్ధి కోసం లక్షలాది రూపాయలుఅప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు పడడడంతో పాటు అత్మహత్యలే శరణ్యమవుతాయని సర్పంచ్‌ల సంఘం జిల్లా కార్యదర్శి అలేటీ రజిత యాదిగిరి అన్నారు. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జిల్లా శాఖ అధ్వర్యంలో అందోళన చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నిఅందజేసి మాట్లాడారు. ప్రతి నెల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన ఎస్ఎఫ్‌సి పిఎఫ్ఎంఎస్ నిధులను 9 నెలల గడుస్తున్నా జమ చేయకపోవడంతో సిబ్బంది జీతాలు ఇవ్వలేక కరెంటు బిల్లులు కట్టలేక, ట్రాక్టర్ ఇఎంఐ చెల్లించలేక ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. గ్రామ పంచాయతీలలో జమ చేయాల్సిన డబ్బులను వెంనే జమ చేసి తమ ఇబ్బందులను తొలిగించాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పల్లె ప్రకృతి వనాల, ప్లే గ్రౌండ్స్ బిల్లులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాస్, లతా మదుసూదన్‌రెడ్డి, చెరుకు రమణారెడ్డి, తాడూరి రవీందర్, సనాది సబిత, భాస్కర్, శివకుమార్, బండి శ్రీనివాస్, లావణ్య నర్సింహ్మారెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజు, శ్యామల, కుమార్, స్వప్న, పూర్ణ కేత కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, మే 12, ప్రభాతవార్త:** రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని సర్పంచ్ పన్యాల వెంకటరెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు చాట్లపల్లి బాలమల్లేశంగౌడ్‌లు అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లిలో శుక్ర వారం వారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లా డారు. రైతుల సంక్షేమానికే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధరను చెల్లిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు లింగాల రాజురెడ్డి, రామగల మల్లేశం, సీసీ భాస్కర్, వివో లీడర్ అశ్విని, సీఎలు వినోద, శైలజ, నరసిం హ్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాంరెడ్డి, నరసింహ్మారెడ్డి, గోపా ల్‌రెడ్డి, యాదవరెడ్డి, రంగమైన నర్సింలు, వెంకటయ్య, రాములు, పోశయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# 15 నుంచి సిఎం కెసిఆర్ కప్ క్రీడోత్సవాలు

**మిరుదొడ్డి, మే 12, ప్రభాతవార్త:** మిరుదొడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మైదానంలో ఈనెల 15 నుంచి 17 వరకు మండల స్థాయి సిఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎంపిపి గజ్జల సాయిలు, టోర్నమెంట్ కమిటీ చైర్మన్, ఎంపిడిఓ రాజిరెడ్డిలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 15 నుంచి 36 యేండ్లు నిండిన యువతి, యువకులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చునని తెలిపారు. అసక్తి గల మిరుదొడ్డి ఉమ్మడి మండలంలోని గ్రామాల జట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద అర్హత ఫారాలు, అధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్ ఫొటో జత పరిచి టీమ్‌ను ఈనెల 14 లోపు నమోదు చేసుకోవాలన్నారు.

# సిడబ్ల్యూసి, ఏఎంసి గిడ్డంగుల్లో బియ్యం ఫుల్



ఏఎంసి గిడ్డంగిలో పోషక గుణాలగల బియ్యం నిల్వ ఉన్న దృశ్యం

**పాపన్నపేట, మే 12, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రీ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా కడు బీద కుటుంబాలను ఆదుకోవాలన్న తలంపుతో తెల్లరేషన్ కార్డు లబ్దిదారులకు ఉచితంగా 35 కిలోల బియ్యం సరఫరా చేయాలని తలంచి ప్రతి నెల రేషన్ దుకాణాలకు మిల్లులలో ధాన్యం ఆడించి బియ్యంగా మార్చి ఇచ్చిన బియ్యాన్ని సీడబ్లూసి గిడ్డంగులతో పాటు మార్కెట్ కమిటీ గిడ్డంగులను అద్దెకు తీసుకుని బియ్యం నిల్వలు చేశారు. అయితే ఆయా గిడ్డంగులలో నిల్వలు చేసిన బియ్యం ప్రతి నెల ఎంఎల్ఎస్ గిడ్డంగులకు చేరవేసేందుకు టెండర్లు నిర్వహించి కోట్లాది రూపాయలు వెచ్చించి వాహనాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఎంఎల్ఎస్ పాయింట్ గిడ్డంగులు బియ్యం నిల్వలతో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అప్పగించింది. అయితే ప్రతి నెల ఎంఎల్ఎస్ పాయింట్ గిడ్డంగి నుండి స్టేజ్-2 గుత్తేదారున్ని ఏర్పాటు చేసి ప్రతి నెల 1 వరకు రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేయాలని సూచించారు. కాగా ఎంఎల్ఎస్ పాయింట్ గిడ్డంగులకు బియ్యం సరఫరా చేయడంలో స్టేజ్-1 గుత్తేదారు వైఫల్యమో లేక అధికారుల అలసత్వమో నేటి వరకు రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేయకపోవడంతో కడు బీద కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. సంబంధిత జిల్లా అధికారిని సంప్రదిస్తే తమ వద్ద నిల్వలు లేవని సమాధానం ఇవ్వడం విడ్డూరంగా ఉంది.

**యఫ్.ఆర్.కె. బియ్యంతో గిడ్డంగులు ఫుల్**

కేంద్ర ప్రభుత్వం గరిబ్ కళ్యాణ్ యోజన ద్వారా అందించే ఉచిత బియ్యం పౌష్టిక ఆహారం ఉండేలా చర్యలు తీసుకొని మిల్లులో ఆడించే బియ్యంలో పౌష్టిక ఆహారం ఉండేలా (పార్టిఫైడ్ రైస్ కేర్నల్) యఫ్.ఆర్.కె ఉండేలా చర్యలు తీసుకొని ఉచిత బియ్యం పంపిణీ ద్వారా (న్యూట్రిన్ ప్రోటీన్లు) ఔషద గుణాలు గల బియ్యం సరఫరా చేసి ఆరోగ్యమైన ఆహారం అందించాలని తలంచింది. అయితే ఔషద గుణాలు గల నిల్వలు వ్యవసాయ గిడ్డంగులలో వేల కొద్ది మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలు ఉన్న అధికారులు మాత్రం ప్రజలకు పంపిణీ చేయడం లేదు.

**జిల్లాకు వద్దు.. ప్రక్క జిల్లానే ముద్దు..**

పౌష్టిక విలువలు గల ఆహార ధాన్యం బస్తాలు మెండుగా ఉన్న సంబంధిత జిల్లా అధికారులు కపట ప్రేమ చూపించి ప్రక్క జిల్లాలకు యఫ్.ఆర్.కె బియ్యం తరలిస్తు జిల్లా బీద కుటుంబాలకు బియ్యం రాక పస్తులు ఉండాల్సిన పరిస్థితులు నెలకొనేల చేశారు. గత నెల సంగారెడ్డి జిల్లాకు పాపన్నపేట మార్కెట్ కమిటీ, ఏఎంసి గిడ్డంగిలో నిల్వ ఉన్న పౌష్టిక ఆహార బియ్యం తరలించారు.

**బియ్యం తరలింపుతో ఖజానాకు గండి..**

సంబంధిత అధికారుల స్వాలభాపేషనా గుత్తేదారుపై ప్రేమతోనా ప్రభుత్వ ఖజానాకు మాత్రం గండి పడుతుంది. ప్రతి నెల బియ్యం నిల్వలు చేసిన గిడ్డంగులలోని బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్ గిడ్డంగులకు స్టేజ్-1 గుత్తేదారు తమ వాహనాలలో తరలించాలి. దీనికి ప్రతి కిలో మీటరుకు టన్నుకు రూ.250ల చొప్పున చెల్లిస్తూ ఉంటారు. బియ్యం తరలింపు చేసే వాహనాలు దూరంగా బియ్యం తరలించడం మూలంగా గుత్తేదారులకు లాభం చేకూరుతుందని జిల్లా యంత్రాంగం వేరే జిల్లాలకు బియ్యం తరలించడం మూలంగా గుత్తేదారులకు లాభం చేకూరే అవకాశాలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడే అవకాశాలు ఉన్నాయి.



ఎంఎల్ఎస్ పాయింట్ గిడ్డంగిలో బియ్యం లేని దృశ్యం

# బండిసంజయ్ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నాయకుల ధ్వజం

**సంగారెడ్డి బ్యూరో మే 12,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తూ, అహర్నిషలు కృషిచేస్తున్న రాష్ట్రప్రభుత్వంపై బిజెపి నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని రాష్ట్రచేనేత అబివృద్ధి సంస్థ చైర్మెన్ చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డిలోని చింత ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అందోల్, జహీరాబద్ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, మానిక్‌రావు, డిసిఎమ్మెస్ చైర్మెన్ శివకుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరిరెడ్డి, సిడిసి చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డిలతో కలిసిచింత ప్రభాకర్ మాట్లాడారు. నిరుద్యోగ మార్చ్ సందర్బంగా బిజెపి నాయకులు మాట్లాడిన మాటాలు పసలేనివని అన్నారు. ఎమ్మెల్యే మానిక్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు కాపీ కొడుతూ కేంద్రంలో ఆమలు చేస్తున్నారని అన్నారు. మాతో వస్తే అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపిస్తామని అన్నారు. నల్లా చట్టాలతో రైతులను ఆగంచేశారని, రెండు కోట్ల ఉత్యోగాలు ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటు పరంచేస్తూ అక్కడ ఉద్యోగులను నిరుద్యోగులగా మారుస్తూ, నిరుద్యోగ మార్చ్ చేయడం బిజెపికే చెల్లిందని అన్నారు. రాష్ట్రంనుండి బిజెపి ఎంపిలు, మంత్రులు ఉండి రాష్ట్రానికి ఎన్ని నిధులు తెచ్చారని ప్రశ్నించారు. వేల కోట్లతో జహిరాబాద్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు అవుతుండటంతో దేశం దృష్టి జహీరాబాద్ వైపు చూస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని గుర్తుచేశారు. కర్ణాటక, మహారాష్ట్రాలలో బిఆర్ఎస్‌పార్టీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తోందని గుర్తుచేశారు. మాజీ ఎంపి విజయశాంతి ఆరోపణలు అర్థరహితమని అన్నారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ నిరుద్యోగ మార్చ్ అనే బదులు బిజెపి నాయకులు నిరుద్యోగమార్చ్ అంటే బాగుంటుందని అన్నారు. రాష్ట్రం అబివృద్దికి కేంద్రం ఎంచేస్తోందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం రాష్ట్రంలో లక్ష35వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. జోనల్ వ్యవస్థ ఏర్పాటు, ఉద్యోగాల నోటిఫికేషన్‌ల అనంతరం ఉద్యోగుల తమ వైపు ఉండరనే ఉద్దేశంతో, నిరుద్యోగుల్లో అభద్రత భావంను పెంచుతున్నారని అన్నారు. వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. బండి సంజయ్ సోయి ఉంటి మాట్లాడుతున్నాడా అని ప్రశ్నించారు. పొంతనలేని మాటాలు మాట్లాడుతున్నాడని ఆరోపించారు. నిరుద్యోగ మార్చ్‌లో అదే అంశంపై మాట్లాడకుండా కెసిఆర్ కుటుంబంపై మాట్లాడటంమే లక్ష్యం పెట్టుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నీవు ఎక్కడ ఉన్నావని బండిసంజయ్‌ని ఎమ్మెల్యే కాంత్రి కిరణ్ ప్రశ్నించారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంపై ప్రేమ ఉంటే రాష్ట్రానికి రావలసిన లక్ష 95వేల కోట్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని ఖాళీలను ఏప్పటిలోగా భర్తీ చేస్తారో చెప్పాలని అన్నారు. సమావేశంలో డిసిఎమ్మెస్ చైర్మన్ శివకుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరిరెడ్డి, సిడిసి చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డిల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింలు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ గురించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న భీమయ్య

# ఏరోజు కారోజు ట్యాబ్‌లో ధాన్యం నమోదు చేయాలి

**అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి భీమయ్య**

**నర్సాపూర్, మే 12.ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొరుగోలు చేసిన అనంతరం ఏరోజు కాఆరోజు ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమెదు చేయాలనిఅదనపు జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి భీమయ్య దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం నర్సాపూర్ మండలంలో ఐకెపి అధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా అదనపు జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి భీమయ్య మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియలో అతి ముఖ్యమైన ట్యాబ్ ఎంట్రీ ఏరోజు ధాన్యం వివరాలు ఆ రోజు ట్యాబ్ లో నమోదు చేసి రైతులకు అతి తొందరలో డబ్బులు వచ్చెవిదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు,, మిల్లులకు దాన్యం సరఫరాకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి భీమయ్య తో పాటు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ మార్గం గౌరిశంకర్, సెంటర్ నిర్వాహకుల మల్లేషం, సురేశ్, రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ మార్చ్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విమర్శలు తగవు

**బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**మెదక్ మున్సిపాలిటీ, మే12 ప్రభాతవార్త:**
సంగారెడ్డిలో గురువారం జరిగిన నిరుద్యోగ మార్చ్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కొంత మంది రాజకీయ నాయకులు విమర్శలు చేసిన కారణంగా శుక్రవారం బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులకు కండ్లు ఉంటూ చూడాలని, కేంద్రం నుంచి వచ్చిన నిధులు, మోడీ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి వివరించారు. టీఆర్ఎస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. 2014-15 లో మిగులు రెవెన్యూ రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కేంద్రం పన్నుల వాటా కింద 85,013 కోట్లు, రాష్ట్రాల విపత్తు నిధి కింద 1289.04 కోట్లు, స్థానిక సంస్థల నిధుల కింద 6,511 కోట్లు, వెనకబడిన జిల్లాల ప్రత్యేక సహాయం కింద 1,916 కోట్లు, కేంద్ర గ్రామీణ అభివృద్ధి క్రింద 3,853 కోట్లు, కేంద్ర ప్రయోజత పథకాల గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద 51,298 కోట్లు, మహిళా సంక్షేమ 1500.54 కోట్లు ఇచ్చినట్లు వివరించారు. బలిదనాల మీద అధికారంలోకి వచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, దళితలకు మూడెకరాలు ఇవ్వలేదని, నిరుద్యోతి భృతి లేదని, అబద్దాలు చెబుతూ పబ్బం గడుపుతున్నారన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేదంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల మెనిఫెస్టోలో చెప్పిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ మురళీ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, రాష్ట్ర నాయకులు రాజశేఖర్, రఘువీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షు లు సత్యనారాయణ, అసెంబ్లీ మల్లేష్‌గౌడ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండె వీణ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, నాయకులు బెండె సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి

**-వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆందోళన**
**-ఏఎంసి చొరవతో శాంతించిన మృతురాలి బంధువులు**

**గజ్వేల్, మే 12 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన సుమలత(23) అనే మహిళ ఒళ్ళు నొప్పులు, వాంతులు రావడంతో గురువారం రాత్రి పట్టణంలోని నాగ మునెయ్య ఆసుపత్రికి చికిత్స నిమిత్తం సుమలత భర్త రాంచంద్రం తీసుకువచ్చారు. ఆసుపత్రిలో వైద్యులు ఆమెను పరీక్షించి అడ్మిట్ చేసుకొని చికిత్స అందించారు. శుక్రవారం ఉదయం ఆమె పరిస్థితి విషమంగా ఉందని వెంటనే హైద్రాబాద్‌కు తరలించాలని వైద్యులు అంబులెన్స్‌ను రప్పించారు. సుమలత భర్తకు తెలియకుండానే అంబులెన్స్‌ను రప్పించినట్లు బంధువులు పేర్కొన్నారు. సుమలత ఆరోగ్యం విషమిం చినట్లు తెలుపలే దని, తీరా ప్రాణాలు పోయిన తర్వాత అంబులెన్స్ పిలిపించి డ్రామా ఆడినట్లు వారు పేర్కొన్నారు. సుమలత ప్రాణాలు పోవడానికి వైద్యులే కారణమని ఆరోపిస్తూ మృతురాలి బంధువులు, కుటుంబీకులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. దీంతో విషయం తెలుసుకున్న ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీని వాస్ ఆసుపత్రికి చేరుకొని మృతురాలి కుటుం బసభ్యులకు వైద్యుల నుండి పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో మృతురాలి బంధువులు శాంతించి సుమలత మృత దేహాన్ని గ్రామానికి తీసుకెళ్ళారు.



వైద్యులతో మాట్లాడుతున్న సుమలత కుటుంబసభ్యులు



మృతదేహంతో ఆందోళన చేస్తున్న బంధువులు

# చెత్త రహిత పట్టణంగా సిద్దిపేట

**వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మున్సిపల్ అధికారులు**

**సిద్దిపేట రూరల్, మే 12, ప్రభాతవార్త :**
సిద్దిపేట పట్టణాన్ని చెత్త రహిత..బ్లాక్ స్పాట్ లేకుండా.. చెత్త కుప్ప లేని పట్టణంగా చేయడమే మంత్రి హరీష్‌రావు సంకల్పానికి నిదర్శనంగా మున్సిపల్ అధికారులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే సిద్దిపేట పట్టణం చెత్త సేకరణలో ఇతరులకు అదర్శంగా నిలుస్తూ వస్తుంది. అదే స్పూర్తితో దేశంలోనే సిద్దిపేట పట్టణాన్ని చెత్త రహిత, చెత్త కుండి లేని పట్టణంగా తీర్చిదిద్దడానికి మంత్రి హరీష్‌రావు చేస్తున్న కృషికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది చెత్త కుప్పలు ఉన్న ప్రాంతాలను పచ్చదనం పూల వనంలా తీర్చిదిద్దుతున్నారు. శుక్రవారం కోర్టు అవరణలో చెత్త కుప్పలు ఉండగా వెంటనే కుప్పలను తొలిగించి అ ప్రాంతంలో మొక్కలు నాట ఎవరూ చెత్త వేయకుండా మొక్కలకు నీరు పోయాలని సూచించారు. ఈ సందర్భంగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శానటిరీ ఇన్స్‌పెక్టర్ మాధవి, సిబ్బందిని మంత్రి హరీష్‌రావు అభినందించారు. దుర్వాసన నుంచి పచ్చని పూల వనం..అద్వానం నుంచి అహ్లాదం వైపు అడుగులు వేయడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా ఇంటింటికి వచ్చే చెత్త బండికి ఇవ్వలన్నారు. బ్లాక్ స్పాట్ రహిత పట్టణంలో అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.



కోర్టు అవరణలో చెత్త కుప్పను తొలిగించి మొక్కలు నాటిన మున్సిపల్ సిబ్బంది



నిరసన వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల వీఆర్ఏలు

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎల నిరసన

**శివ్వంపేట, మే 12 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో పని చేస్తున్న రెవెన్యూ శాఖకు సంబంధించిన వీఆర్ఏలు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. గతంలో తాము చేసిన డిమాండ్‌లను ప్రభుత్వం నేటివరకు అమలు చేయలేదని వారు పెద్దఎత్తున నినాదాలు చేశారు. వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, 50 సంవత్సరాలు నిండినవారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని, చనిపోయిన వీఆర్ఏల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేసి ఒకరోజు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వీఆర్ఏల సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం అధ్యక్షులు గుండె బాలయ్య, ఉపాధ్యక్షులు రాజిపేట సత్తయ్య, కార్యదర్శి బుడ్డ మహేష్, నర్సింగరావు, ఎం.నర్సింలు, దుర్గేష్, మంజుల, రేణుక, నరేందర్‌రెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## వీవోఏలకు కనీస వేతనాలు అందించాలి

**-టిపిసిసి ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ**

**మెదక్ మున్సిపాలిటీ, మే 12 ప్రభాతవార్త:** వీవోఏలకు కనీస వేతనాల చట్టం అమలుచేయాలని టిపిసిసి ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం విఎవోల ఆందోళనకు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ నాయకులు దీక్షలో కూర్చున్నారు. వీవోఏల కనీస వేతనాలు అందించకపోతే వాళ్లు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. ప్రతి ప్రజాస్వామిక డిమాండ్‌కు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. వీవోఏలకు కనీసవేతనం రూ.18,000గా గుర్తించాలని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో వీరు కడుపునిండా భోజనం కూడా చేయలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## సిఎం కప్ క్రీడా మైదానాన్ని పరిశీలించిన ఎంపిపి



క్రీడామైదానాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ హరికృష్ణ, అధికారులు

**శివ్వంపేట, మే 12 ప్రభాతవార్త:** సిఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాల నిర్వహణలో భాగంగా గోమారం గ్రామంలోగల క్రీడా మైదానాన్ని మండల పరిషత్ అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించతలపెట్టిన ఈ క్రీడలను విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, దగ్గరుండి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసచారి, ఎస్ఐ రవికాంత్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రమణాగౌడ్, ఎంపీడీవో నవీన్‌కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో తిరుపతిరెడ్డి, ఏఈ సురేందర్, పీఈటీ సురేందర్, గోమారం లక్ష్య తదితరులు ఉన్నారు.

## శ్రీవెంకటేశ్వర క్షేత్రంలో శ్రావణ నక్షత్ర విశేష పూజలు

**వర్గల్, మే 12 (ప్రభాతవార్త):** శ్రావణ నక్షత్ర మహోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రసిద్ధ వర్గల్ శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి క్షేత్రంలో శ్రావణ నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అంకురార్పణ చేశారు. అనంతరం విశేష అభిషేకాలు, లక్ష నామార్చన, లక్ష తులసి అర్చన, ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## అంబలి పంపిణీ...

**వర్గల్, మే 12(ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జరిగిన స్వామివారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ అంబలిని పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా రథోత్సవ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు అంబలిని పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. తల్లి మామిండ్ల నర్సమ్మ జ్ఞాపకార్థం చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా అంబలి పంపిణీని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలమల్లుయాదవ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## సాధనా శూరుల కళాప్రదర్శన



సాధనా శూరులకు జ్ఞాపికలు అందజేస్తున్న దృశ్యం

**గజ్వేల్, మే 12 (ప్రభాతవార్త):** పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్‌లోని కోదండరాంపల్లి కాలనీలో శుక్రవారం సాధనా శూరుల కళాప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సాధనా శూరుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందన్నారు. రోజురోజుకు సాధనా శూరుల కళా ప్రదర్శన గ్రామాల్లో ఆధరణ తగ్గుతుందని, ప్రభుత్వం సాధనా శూరులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి సంవత్సరం పద్మశాలీలు ఆనవాయితీగా సాధనా శూరులచే కళా ప్రదర్శన నిర్వహిస్తారని, సంఘం ఆధ్వర్యంలో కళాకారులకు తమకు తోచిన విధంగా సహాయం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం సాధనా శూరులను జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కాముని మురళి, పద్మశాలి యువజన సంఘం నాయకులు గుండు మల్లేశం, రాచకొండ రమేష్, గుండు లక్ష్మణ్, మంగలిపల్లి సత్యనారాయణ, శ్రీనివాస్, గుండు చంద్రశేఖర్, బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**సిద్దిపేట రూరల్, మే 12, ప్రభాతవార్త :** ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఉపాధి పొందాలని కెఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని రైతు బజారు సమీపంలో శుక్రవారం కెఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కుట్టు శిక్షణ కేంద్రం 45 రోజుల నుంచి 60 రోజుల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందించడం జరుగుతుంద న్నారు. యువతకు ఉపాధి కల్పించడమే ఫౌండేషన్ లక్ష్యమన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాలరాజు, మాజీ సర్పంచ్ తాళ్లలింగం, కొండరాజ్‌కుమార్, సజ్జు, సురేందర్‌గౌడ్, ఎజాజ్‌పటేల్, యూసుఫ్, ఖదీర్, శ్రీనివాస్‌గౌడ్, చిన్న, అశోక్, వెంకట్, వేణు, దయాకర్‌చారి, గిరి, మహేందర్, సూరి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి పనులను వేగవంతం చేయాలి

**-జిల్లా పరిషత్ సీఈవో వెంకట శైలేష్**



సమావేశంలో పనుల పురోగతిని వివరిస్తున్న ఉపాధ్యాయులు

**పెద్దశంకరంపేట, మే 12 ప్రభాతవార్త:** మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయాలని మెదక్ జిల్లా పరిషత్ సీఈవో వెంకటశైలేష్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబాతో కలిసి పెద్ద శంకరంపేట, రేగోడ్ మండలాల మన ఊరు మన బడి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సర్పంచులకు నిర్వహించిన సమావేశంలో పనుల పురోగతి పై సమీక్షించారు. రెండు మండలాలకు చెందిన పాఠశాలల వారిగా ఆయా పాఠశాలల్లో ఇప్పటి వరకు జరిగిన పనుల వివరాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పెద్దశంకరం పేట మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పంచాయతీ అధికారుల పనితీరు సరిగా లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జిల్లా పరిషత్ సీఈవో వెంకట శైలేష్ స్పందిస్తూ అధికారులు తమ తీరును మార్చుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ నెల 31 తేదీల్లో ఆయా పాఠశాల్లో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

సకాలంలో బిల్లులు వచ్చేలా చర్యలుతీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రవిప్రసాద్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, పెద్దశంకరంపేట, రేగోడ్ మండలాల ఎంపీడీవోలు రఫిక్ ఉన్నీస, సీతారామమ్మ, మండల విద్యాధికారి బుచ్చా నాయక్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీరమేష్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



జిపిఎ సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానిస్తున్న నాయకులు

## చదువుకు పేదరికం అడ్డుకారాదు

**ఎంపిటిసిల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్**

**కొండపాక, మే 12, ప్రభాతవార్త :** చదువుకు పేదరికం అడ్డుకారాదని విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మాత్‌పల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్ అన్నారు. శుక్రవారం లకుడారంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో 10 జిపిఎ సాధించిన కె.అంజన, మాత్‌పల్లి గ్రామానికి చెందిన సిహెచ్.అఖిలలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోని కన్న తల్లిదండ్రులకు, ఉన్న ఊరికి జిల్లాకు మంచి పేరు తెచ్చి దేశానికి సేవ చేయాలని సూచించారు. ఇప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్న వారంతా గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని గుర్తు చేశారు.

## పుస్తెలు, మెట్టెలు బహూకరణ

**కొండపాక, మే 12, ప్రభాతవార్త :** వెలికట్ట గ్రామంలో పేద కుటుంబానికి చెందిన పిరిని అమృతవ్వ కూతురు వివాహ నిమిత్తం పుస్తెమెట్టెలను సర్పంచ్ అమ్ముల రమేష్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరు పేదలను ఆదుకోవడానికి అందరం ముందుండాలని కోరారు. మనం చేసే చిరు సహాయం వారికి కొండంత అండ అన్నారు. సహృదయులందరు నిరు పేదలకు సహాయం చేసి వారిని ఆదుకోవాలని సూచించారు. నిరు పేదలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసిన ఫలితం ఉంటుందన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దొమ్మాట చంద్రశేఖర్, అరుట్ల సంపత్, ఎల్లమ్మగారి శ్రీనివాస్, దొమ్మాట నరేష్, ముత్తాని మధు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికను కాటువేసిన కట్లపాము

**వెంటిలేటర్‌పై చికిత్స..ప్రాణం పోసిన వైద్యులు**

**సిద్దిపేట రూరల్, మే 12, ప్రభాతవార్త :** తొగుట మండలం జప్తిలింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన నీల సారిక(8) ఇంటి వద్ద ఆడుకుంటుండగా కట్ల పాము కాటు వేసింది. కొద్దిసేపటి తల్లిదండ్రులు సారికను పాము కరిచిందని గమనించి వెంటనే సిద్దిపేట ప్రభుత్వ జనరల్ అసుపత్రికి తరలిస్తుండగా అపస్మారక స్థితికి చేరుకుంది. దీంతో వెంటనే పరీక్షించి పీడీయాట్రిక్ వైద్యుడు సురేష్‌బాబు ఐసీయూకు తరలించి చికిత్స అందించారు. వారం రోజుల పాటు ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్సపొందిన బాలిక పూర్తిగా కోలుకోవడంతో శుక్రవారం ఇంటికి పంపించారు. కాగా 8 యేండ్ల బాలికకు వైద్యమందించి ప్రాణాలు కాపాడిన వైద్యులను మంత్రి హరీష్‌రావు అభినందించారు. కార్పోరేట్ అసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ జనరల్ అసుపత్రిని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రభుత్వ అసుపత్రిలో సకల సౌకర్యాలు కల్పించి ఇదే స్ఫూర్తిని కొనసాగించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.

## 15న మండలంలో వివిధ రకాల ఆటల పోటీలు

**మొయినాబాద్,మే 12, ప్రభాతవార్త :** సిఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలను ఎంపీపీ నక్షత్రం జేవంత్ అధ్యక్షతన నిర్వహిస్తారని ఎంపీడీవో సంధ్య తెలిపారు, ఈ ఆటల పోటీలు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య 15న చందానగర్ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభిస్తార సంధ్య ఓ ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా వారు వార్త పత్రికతో మాట్లాడుతూ దేశంలో ఏక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ యువకుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు, వివిధ రకాల ఆటలపోటీలకు శ్రీకారం చుట్టారని తెలిపారు, ఇంత చక్కటి అవకాశా న్ని మండలంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, మే 15 నుండి 17వ తేది వరకు మూడు రోజుల పాటు ఈ క్రీడలు నిర్వహించనున్న ట్లు తెలిపారు, ఈ ఆటల పోటీల్లో పాల్గొనెందుకు కనీస వయస్సు 15 సంవ త్సరాల నుండి 36 సంవత్సరాల వరకు ఉండాలని గుర్తుచేశారు, మండల స్థాయిలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించిన యువతి యువకులను జిల్లా స్థా యి, ఆటలపోటీలకు పంపించడం జరుగుతుందని అన్నారు, ప్రతి ఒక్కరు ఈ ఆటల పోటీలను సద్వినియోగం చేసుకొవాలని తెలుపుతూ, ఆసక్తి కలిగిన యువతి, యువకులు, ఆధార్ కార్డు జిరాక్స్, ప్రతులతో వారి పేర్లను గ్రామ పంచాయితి కార్యాదర్శులకు ఇవ్వాల్సిందిగా కోరారు, ఆసక్తి కలిగిన యువతి యువకులు వారి,వారి టీమ్‌లను ఏర్పాటుచేసుకోని, వాటటి యొక్క వివరాల ను పూర్తి సమాచారాన్ని, ముందుగానే తెలియజేయాలని కోరారు, మండల స్థాయిలో ఆడి గెలిచిన వారిని జిల్లా స్థాయిలో తిరిగి పోటీలు ఉంటాయని తెలిపారు, జిల్లా స్థాయి పోటీలు, మే 22, 2023 నుండి 24వ తేది వరకు జరుగుతాయని అన్నారు, మండల స్థాయిలో ఏర్పాటుచేసేటువంటి ఆటల పోటీలు, ఫుట్‌బాల్, పురుషులకు మాత్రమే , అతిలెటిక్స్, కబ్బడి, ఖో,ఖో, వాలీబాల్ పోటీలు స్త్రీ, పురుషులకు వేరు,వేరుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



విగ్రహాలను ఊరేగింపుగా గుడిలోకి తీసుకు వస్తున్న దృశ్యం

## ఘనంగా దేవత విగ్రహాల ప్రతిష్ఠాపన

**కొండపాక, మే 12, ప్రభాతవార్త :** రవీంద్రనగర్‌లో నిర్వహిస్తున్న శ్రీభక్తాంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ, నాభిశిల(బొడ్రాయి) ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనం, పంచగవ్యమేళనం, ప్రాశనం, ఋత్విగ్వరణము, దీక్షా ధారణ, నవగ్రహ దిక్పాలక, చతుష్షష్టి యోగిని స్థాపన, వాస్తు మండల, మాతృకా స్థాపన, స్థాపియత దేవతా పూజా, స్థాపియత దేవతా హవనం, అధివాసంగ హోమాలు, మంత్ర పుష్పం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి జలధివాసము, ధాన్యాధివాసము, సాయంప్రదోష పూజ, మంగళహారతి, మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. వేద మంత్రాల మధ్య కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మిరుదొడ్డి, మే 12, ప్రభాతవార్త:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని సర్పంచ్ పన్యాల వెంకటరెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు చాట్లపల్లి బాలమల్లేశంగౌడ్‌లు అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లిలో శుక్రవారం వారు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమానికే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధరను చెల్లిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు లింగాల రాజురెడ్డి, రామగల మల్లేశం, సీసీ భాస్కర్, వివో లీడర్ అశ్విని, సీఎలు వినోద, శైలజ, నరసింహ్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాంరెడ్డి, నరసింహ్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, యాదవరెడ్డి, రంగమైన నర్సింలు, వెంకటయ్య, రాములు, పోశయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి సిఎం కెసిఆర్ కప్ క్రీడోత్సవాలు

**మిరుదొడ్డి, మే 12, ప్రభాతవార్త:** మిరుదొడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈనెల 15 నుంచి 17 వరకు మండలస్థాయి సిఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎంపిపి గజ్జల సాయిలు, టోర్నమెంట్ కమిటీ చైర్మన్, ఎంపిడిఓ రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 15 నుంచి 36 ఏళ్ల నిండిన యువతి, యువకులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చునన్నారు. ఆధార్‌కార్డులో ఉన్న వయస్సును మాత్రమే పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో, అథ్లెటిక్స్, ఫుట్ బాల్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అసక్తి గల మిరుదొడ్డి ఉమ్మడి మండలంలోని గ్రామాల జట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద అర్హత ఫారాలు, అధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్ ఫొటో జత పరిచి టీమ్‌ను ఈనెల 14 లోపు నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 15న ఉదయం టోర్నమెంటు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అసక్తిగల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సిఈఐఆర్‌ను బాధితులు సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్, మే 12, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ (సిఈఐఆర్) ద్వార పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకోవచ్చని హుస్నాబాద్ ఎస్ఐ సీఐ ఎర్రల కిరణ్ తెలిపారు. శుక్రవారం రోజున పట్టణంలోని సీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాదితులు ఈ సిఈఐఆర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. (సిఈఐఆర్)లో నమోదు చేసుకున్న వ్యక్తి ఫోన్ పోగొట్టుకున్నా,దొంగిలించబడినా దొరిగిన వ్యక్తి ఆ ఫోన్‌లో ఉన్న సిమ్ కార్డును తీసివేసి తన సిమ్ వేసుకుంటే వెబ్‌సైట్ ద్వార వారి వివరాలు తెలుసుకోచ్చన్నారు.ఎవరు తమ ఫోన్ పోగొట్టుకున్నా, దొంగిలింపబడినా వెంటనే డబ్యూడబ్యూడబ్యూ.సిఈఐఆర్.జీవోవి.ఇన్‌లో పూర్తి వివరాలు సమోదు చేసుకుంటే ఆ ఫోన్‌లో ఎలాంటి సిమ్ కార్డు వేసినా తిరిగి పొందే అవకాశం ఉందన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**అక్కన్నపేట, మే 12, ప్రభాతవార్త :** మండలంలోని గౌరవెల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నందారపు కనుకవ్వ వెంకటయ్య కూతురు వివాహం శుక్రవారం రోజున నిర్వహించగా ఆమె వివాహానికి సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి హాజరై పుస్తె మట్టెలతో పాటు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యదర్శి కర్ణకంటి నరేష్,మంజులక్క యువసేన నాయకులు సదానందం, అశోక్, సృజన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పేద వధువు వివాహానికి రూ. 10 వేల సహాయం

**శివ్వంపేట, మే 12 ప్రభాతవార్త:** ఉమ్మడి శివ్వంపేట మండల పరిధిలో గల పరికిబండ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన వడ్ల మంగమ్మ కూతురు వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకలకు హాజరైన సంఘ సేవకులు, జెడ్పీటీసీ మహేష్‌గుప్త రూ. 10 వేల అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంచ శ్రీరాం, ఉప సర్పంచి రాజిపేట పద్మ వెంకటేష్, డి. పోచాగౌడ్, సంజీవని, వీరస్వామిగౌడ్, గొల్లబోయిన నర్సింలు, గాంతి మల్లేష్, గాంతి అశోక్, దొడ్లె అశోక్, తూముకుంట శ్రీశైలం, సాయి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పొరుగు సేవల ప్రాతిపదికన లైబ్రేరియన్, రికార్డ్ అసిస్టెంట్‌ల నియామకానికి మంత్రి అంగీకారం

**మెదక్ అర్బన్, మే 12 ప్రభాతవార్త:** శాఖా గ్రంథాలయాలలో సిబ్బంది కొరత దృష్ట్యా పొరుగు సేవల ప్రాతిపదికన 8 మంది లైబ్రేరియన్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల నియమానికి విద్యా శాఖ మంత్రి సబితారెడ్డి సూత్రప్రాయంగా అంగీకరించారని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చంద్రాగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బషీర్ బాగ్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రాగౌడ్ మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసి సిబ్బంది కొరత ఉందని వినతిపత్రం అందజేయగా పొరుగు సేవల ద్వారా నియమించుటకు త్వరలో అనుమతులిస్తామని హామీ ఇచ్చారని చంద్రాగౌడ్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సాపూర్ ఎమ్మెల్యే

**కౌల్దారం, మే 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బాబా గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న నర్సాపూర్ శాసన సభ్యులు చిలుముల మదన్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. కౌల్దారం గ్రామ సర్పంచి కరంటు ఉమాదేవి, రాజాగౌడ్ దంపతుల కూతురు సుష్మ, అభిలాష్‌గౌడ్‌ల వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు హాజరైన వారిలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**కౌల్దారం, మే 12 ప్రభాతవార్త:** పేదింటి ఆడబిడ్డల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రామిరెడ్డి రఘువీరారెడ్డి శుక్రవారం పుస్తెలు, మెట్టెలు అందజేశారు. మండల పరిధిలోని కొంగోడ్ గ్రామానికి చెందిన నందికంటి అంజమ్మ, వేణుగోపాల్ దంపతుల కుమార్తె లావణ్య, కిష్టాపూర్ గ్రామానికి చెందిన పసుల నర్సమ్మ, మల్లేశం దంపతుల కుమార్తె భవానిల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెల వితరణ

**చిన్నశంకరంపేట, మే 12, ప్రభాతవార్త:** మండల పరిధి కొర్విపల్లి గ్రామానికి చెందిన తేజావత్ తాహి కుమార్తె రేణుక వివాహం శుక్రవారం నిర్వహించగా......టీపీసీసీ కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ పుస్తెలు, మెట్టెలను పంపగా పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ వారికి అందించారు. రేణుక తండ్రి తేజావత్ ఈరు కొంత కాలం క్రితం అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు. కుటుంబానికి భవిష్యత్తులో అన్ని విధాల ఆదుకుంటానని మ్యాడం బాలక్రిష్ణ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## 'కంటివెలుగు' ప్రారంభం

**చిన్నశంకరంపేట, మే 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గజగట్లపల్లిలో కంటివెలుగు శిబిరాన్ని సర్పంచి మీనా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు కంటి పరీక్షలు చేయించుకోవాలని, కంటి అద్దాలను, అలాగే అవసరం ఉన్నవారికి శస్త్ర చికిత్సలు చేస్తారని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్‌గౌడ్, ఉప సర్పంచి యాదగిరి, నాయకులు నరేష్, సురేష్ గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబవుతున్న అభయాంజనేయ స్వామి దేవాలయం

**కౌల్దారం, మే 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట గ్రామ శివారులోని ఆభయాంజనేయస్వామి దేవాలయం ఈ నెల 14వ తేదీన ఆదివారం జరిగే హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబవుతుంది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు, అలాగే భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని హనుమాన్ దేవాలయం భక్తబృందం సభ్యులు కోరారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**-ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్**

**మర్కుక్, మే 12 (ప్రభాతవార్త):** సిఎం సహాయనిధి పేదలకు వరమని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామరకుంట గ్రామానికి చెందిన వనం కమలమ్మ అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందగా ఎక్కువ మొత్తంలో ఖర్చు కావడంతో సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. మంత్రి హరీష్‌రావు, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిల సహకారంతో వారికి లక్షా 20 వేల చెక్కు మంజూరైందని పేర్కొన్నారు. చెక్కును లబ్ధిదారుకు శనివారం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్, నాయకులు సంతోష్, వెంకటేష్, బి.రాజు, లతీఫ్, నాయకులు పాల్గొన్నారు.

## పిల్లుట్ల ఉపాధ్యాయుడు రవీందర్ దంపతుల మృతికి సంతాపం

**శివ్వంపేట, మే 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పిల్లుట్ల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సునావత్ రవీందర్ దంపతులు శుక్రవారం రెడ్డిపల్లివద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడొ బాధాకరమని, జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త సంతాపం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని, ఒక విద్యా వలంటీర్ అవసరమని తన దృష్టికి రవీందర్ తెచ్చిన వెంట ప్రతి నెల నెలా వలంటీర్ వేతనం రవీందర్ చేతుల మీదుగానే అందజేస్తున్నానని ఆయన గుర్తు చేశారు. దివంగత రవీందర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పెద్దపులి రవి, బర్మ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బుర్ర ఆంజనేయులుగౌడ్, బబ్బూరి వెంకటేష్‌యాదవ్, విద్యా కమిటీ చైర్మన్ జింక వెంకటేశం, పెద్దపులి కుమార్, సంద్ర రాజు, దాసరి అంజయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసంకట విమోచన హనుమాన్ పునః ప్రతిష్ఠ మహోత్సవం

**మర్కుక్, మే 12 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో శ్రీసంకట విమోచన హనుమాన్ దేవాలయ పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఆలయంలో యంత్ర, విగ్రహ, శిఖ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ దృగ్బలి ప్రతిష్ఠాంగ హవనములు, దిగ్బలి, మహా పూర్ణాహుతి, మూలమూర్తులకు విశేష పూజలు, ఋత్విక్ సన్మానము, మహదాశీర్వచనము కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిలు హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అతిథులకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం భక్తులకు మహా ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, దామరకుంట సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, ఏఎంసి డైరెక్టర్ పత్తి బాబు, నాయకులు సుధాకర్‌రెడ్డి, మహేష్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న ప్రతాప్‌రెడ్డి, ఎలక్షన్‌రెడ్డి

# ఘనంగా శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం



రథంపై అధిష్టింపజేయడానికి విగ్రహాలను తీసుకెళ్తున్న అర్చకులు

**వర్గల్, మే 12 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణు గోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం స్వామివారి విమాన రథోత్సవాన్ని భక్తజన సందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు వేణుగోపాలస్వామికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన రథంపై శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాలను అధిష్టింపజేయగా కార్యక్రమానికి విచ్చేసిన అశేష భక్తజనం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కాగా స్వామివారి రథాన్ని పురవీధుల్లో భక్తుల జయజయ ధ్వానాలు, భాజా భజంత్రీల నడుమ ఊరేగింపు నిర్వహించారు. ఇదిలా వుండగా రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డిలు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూం కుంట గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ పసుల రమేష్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నాగరాజు, నాయకులు గణేష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులుతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి : శ్రీగణేష్



కంటోన్మెంట్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి సిఈఓ మధుకర్ నాయక్‌కు విజ్ఞప్తి చేస్తున్న బిఆర్ఎస్ నేత శ్రీగణేష్

కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ వార్డులలో నెలకొన్న రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు వంటి మౌళిక సదుపాయాల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకుడు ఎన్.శ్రీగణేష్ సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీగణే ష్ మాట్లాడుతూ 2వ వార్డులోని రసూల్‌పురా, ఇందిరమ్మ నగర్, అన్నా నగర్ ప్రాంతాల్లో రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, అదే విధంగా నాలాల పూడికతీయడంతో పాటు రిటెనింగ్ వాల్ ఏర్పాటు చేయాలని సిఈఓ దృష్టికి తెచ్చారు. **బోర్డు అధికారులు కొందరికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు..** కంటోన్మెంట్ బోర్డులోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు కొందరు పైరవీలు చేసే నాయకులు, మాజీ బోర్డు సభ్యులు చెప్పే వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ పనులు చేస్తున్నారని సిఈఓ దృష్టి తెచ్చారు. బాధ్యత గల అధికారులు ప్రతి సిటిజన్ ఫిర్యాదు చేసిన, విజ్ఞప్తి చేసిన వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ ఇంజనీర్లు గోపాలక్రిష్ణదాస్, బాలక్రిష్ణ, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## భూకబ్జాల్లో ఎమ్మెల్యే పాత్రపై విచారణ జరిపించాలి

**బీజేపి నాయకుల డిమాండ్**

జీడిమెట్ల, మే 12 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములన్ని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ల కనుసన్నల్లోనే కబ్జాలకు గురవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, బీజేపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అడ్డుకోకుండా అక్రమ మార్కుల వద్ద ఒక్కొక్క నిర్మాణానికి రూ.3లక్షలు లంచం వసూలు చేసిన కుత్బుల్లాపూర్ మండల ఆర్ఐ పరమేశ్వర్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్ర భుత్వ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తే ఏ అధికారికైన ఇలాంటి గతే పడుతుందన్నారు. గాజులరామారం గ్రామంలో 2500 అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన కబ్జాదారులు వాటిని అమాయకులైన ప్రజలకు అంటగట్టి లక్షల్లో డబ్బులు వసూలు చేశారని, ఇప్పుడు ఆ నిర్మాణాలను కూల్చివేస్తే పేదలు చెల్లించిన డబ్బులను ఇప్పించి వారికి న్యాయం చేయాల్సిన భాధ్యత ఎమ్మెల్యే వివేకానంద్‌పై ఉందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న కబ్జాలలో ఎమ్మెల్యే వివేకానంద్ పాత్రపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో బీజేపి ఆధ్వర్యంలో నియోజకవర్గం అంతటా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## నిలువ నీడలేని నిరుపేదల కుటాంబాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

మూసాపేట, మే 12, ప్రభాతవార్త : నిలువ నీడలేని నిరుపేదల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పథకంపై కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట కార్యాలయం ఎదుట బిజెపి శ్రేణులు దొంగ దీక్ష చేస్తున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అబద్దాలతో పబ్బం గడుపుకునే బిజెపి పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని, కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌ల కోసం అంజేసిన నిధులను దుర్వినియోగం చేశారని బండి సంజయ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తుంటే నిన్ను గెలిపించిన కరీంనగర్‌లో ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కేంద్రం తెలంగాన రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళ కోసం నిధులు ఇచ్చినట్లు లిఖితపూర్వకంగా నిరూపించగలరా అని బండి సంజయ్‌కి బహిరంగా సవాల్ విసిరారు. అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేయడం తప్పా రాష్ట్ర ప్రజలకు బిజెపి పార్టీ చేసింది శూన్యమని అన్నారు.

## సిఎం సహాయ నిధితో పేదలకు పెద్ద ఆసుపత్రిలో వైద్యం

**ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**



కోకాపేట్‌కు చెందిన కిష్టయ్యకు సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, మే 12 ప్రభాతవార్త : సీఎం సహాయ నిధితో పేదలకు పెద్ద ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం గండిపేట మండలం కోకాపేట్‌కు చెందిన కిష్టయ్యకు రూ.11.వేల సీఎం సహాయ నిధిని స్థానిక కౌన్సిలర్ గంగిడి శివారెడ్డితో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రంలో పేదలకు చాలా మేలు జరుగుతుందన్నారు. రైతు బంధు, రైతు భీమా, కేసీఆర్ కిట్లు, కళ్యాణలక్ష్మీ, ఆసరా పింఛన్లు, సీఎం సహాయ నిధి ఇలా అనేక సంక్షేమ పతకాలు సమర్ధవంతంగా అమలు చేయడం వలన పేదలు ఇబ్బందుల నుంచి సులువుగా బయట పడుతున్నారని తెలిపారు. సమైక్య పాలనలో సీఎం సహాయ నిధి ఏడాదికి ఒకరిద్దరికి మాత్రమే వచ్చేదని, ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి అందించి పెద్ద పెద్ద రోగాలకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో సైతం వైద్యంను అందించడం జరుగుతుందని వివరించారు. ఎల్లప్పుడు మన కోసం పని చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వంకు మరోమారు మనమంతా అండగా నిలిచి అధికారంను అప్పగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, శ్రీను, చంద్రయ్య పాల్గొన్నారు.

# జనహృదయ నేత నాయిని



నాయిని నర్సింహారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి

చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో మాజీ హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి పాత్ర మరువలేనిదని బిఆర్ఎస్ రాష్ట్ర నేత, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌లలో విఎస్‌టి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి జయంతి సభలు జరిగాయి. కార్యక్రమంలో నాయిని కుమారుడు దేవేందర్‌రెడ్డి, రామ్‌నగర్ క్రాస్‌రోడ్స్ వద్ద బిఆర్ఎస్ నాయకులు రేషం మల్లేష్ ఆధ్వర్యంలో, లంబాడితండలో నవీన్‌నాయక్, కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, రాజుగౌడ్, బిక్షపతియాదవ్, విఎస్‌టి యూనియన్ నేత రవీందర్, అడిక్‌మెట్ మీసేవా వద్ద స్థానిక నేత నేతా శ్రీనివాస్ పర్వేజ్, గాంధీనగర్‌లో స్థానిక నేత పున్న సత్యనారాయణ ఆధ్వర్యంలో, కవాడీగూడలో స్థానిక నేత కల్వగోపి, రాములు, కిట్టు, శివ, మధు, బాలయ్య, ఉమేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కార్మికుల కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా నాయిని నర్సింహారెడ్డి కార్మికులకు చేసిన మేలు వారి జీవితంలో మరిచిపోరని అన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి : ఎంపి లక్ష్మణ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ కె.లక్ష్మణ్

మెహిదీపట్నం, మే 12, ప్రభాతవార్త : క్రీడలు శారీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని రాజ్యసభ సభ్యులు, బిజెపి జాతీయ ఓబిసి మోర్చ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. మానవుని శరీరానికి నిత్య వ్యాయామం తప్పనిసరన్నారు. వ్యాయామం చేసేవారు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఖేలో భారత్ – జీతో భాగ్యనగర్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గుడిమల్కాపూర్ తాళ్లగడ్డ రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో బిజెపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. నేటి ఆధునిక జీవతంలో యువ తరం క్రీడలకు దూరమవుతున్నారని, క్రీడలపై ఆసక్తి కల్పించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం యువతకు క్రీడలపై ఆసక్తిని పెంపొందించేదుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. హైదరాబాద్ జిల్లా నుంచి 36 టీంములు ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాయని, పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులను అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం సీనియర్ కబడ్డీ కోచ్‌లను, క్రీడాకారులను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఖేలో భారత్ కన్వీనర్ శంకర్ యాదవ్, బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు పాండు యాదవ్, బిజెపి కార్వాన్ నియోజకవర్గ యువ నాయకులు ఠాకూర్ యోగిరాజ్ సింగ్, డిజ్వర్‌సింగ్, సునీల్ యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అడ్డగుట్ట అభివృద్ధికి ప్రత్యేక దృష్టి : లింగాని ప్రసన్న



వెంకట్ నగర్‌లో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తదితరులు

కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో దశల వారికి అభివృద్ధి కార్య క్రమాలు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం తుకారాంగేట్,వెంకట్ నగర్‌లలో లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహాయ సహకారాలతో ప్రజల రాకపోకలు సజావుగా సాగేందుకు మెట్లదారి రోడ్లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా రోడ్లు, డ్రైనేజీ, మంచి నీరు వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, వసంత, వడ్డెర ఎల్లయ్య, గౌస్, నర్సింహ్మా, మహ్మద్, దేవయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభగల పేద విద్యార్థులకు ప్రోత్సాహం: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



విద్యార్థులను అభినందిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మే 12 ప్రభాతవార్త : ప్రతిభ గల పేద విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సహం అందిస్తామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారంగోల్నాకలోని తన కార్యాలయంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో అంబర్‌పేట విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు.విద్యార్థుల ఆసక్తి కనుగుణంగా వారిని చదివించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపించాలని కోరారు. గతం కంటే నేటి సమాజం విద్యాకు అధిక ప్రాముకృత నిస్తోందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కూడా విద్య,వైద్య రంగానికి అధిక ప్రముఖ్యత నిస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట, బాపునగర్‌కు చెందిన ప్రగతి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు



బిఆర్ఎస్ చేరిన వారికి కండువాలను కప్పుతున్న గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్

బేగంబజార్,మే 12ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ అన్నారు. ఈమేరకు దత్తాత్రేయనగర్ డివిజన్‌కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు పంచ్‌కమిటి సభ్యులు గోపాల్‌సింగ్‌లోథ్, ముదిరాజ్ సంఘానికి చెందిన దేవరాల సంతోషి తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పిపార్టీలో చేర్చుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు రాజాసింగ్ అభివృద్ధి కోసం పట్టించుకోవడంలేదన్నారు. డివిజన్ ఇన్‌చార్జ్ మహ్మద్‌సలీం, పి.అనిత, కె.కవిత, సారిక, జ్యోతి, ప్రియా, శంకర్‌సింగ్, సునీల్‌సింగ్ పాల్గొన్నారు.

## నర్సుల సేవలు అమోగం

**ముప్పిడి మధుకర్**

కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త: వివిధ రోగాలతో బాధ పడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు వైద్య సేవలు అందించడంలో నర్సుల పాత్ర ఎంతో కీలకమైందని బిఆర్ఎస్ నేత ముప్పిడి మధుకర్ తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బోయిన్‌పల్లిలోని వివిధ ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సులను ఆయ న ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, డాక్టర్ జోస్నా, ప్రవీణ్ యాదవ్, నర్సులు మంజూ, వనిత, సృజనా తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



సంజీవరెడ్డి నగర్, మే 12, ప్రభాతవార్త : ఎర్రగడ్డ జంక్షన్ పాయింట్ వద్ద సుమారు 60 నుండి 65 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయ్యింది. ఇన్స్‌పెక్టర్ ముత్తు యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 9గంటల ప్రాంతంలో ఎర్రగడ్డ వద్ద గుర్తు తెలియని వ్యక్తి కదలేని స్థితిలో ఉండడంతో అంబులెన్స్‌లో గాంధీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయినట్లు డ్యూటి డాక్టర్లు తెలియజేసినట్లు తెలిపారు. ఆచుకి తెలిసిన వారు ఈ క్రింది నంబర్‌లలో సంప్రదించాల్సిందిగా తెలిపారు.

## ఘనంగా శివరామాంజనేయ దేవాలయం విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం

యూసుఫ్‌గూడ, మే 12, ప్రభాతవార్త : కబీర్‌నగర్, మోతీనగర్ ఎక్స్‌టేన్షన్‌లోని శ్రీశ్రీశ్రీ శివరామాంజనే దేవాలయం విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకం మహోత్సవంలో భాగంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, వాస్తు బలిహరణ, దేవాతా మూలమంత్ర హోమములు, జలాధివాస హోమములు, చతుర్వేద పారాయణం, పంచసుక్త హోమములు, సాయంత్రం ప్రజోశకాల పూజ, క్షీరాధివాసం, అష్టదిక్షు బలిహరణ, వర్గనీ కుంభ, కలాకుంభ, ఆవాహన పూజ, నీరాజన మంత్ర పుష్పములు, తీర్ధ ప్రసాద వినియోగం, తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. జలాధివాస హోమములో పెద్ద సంఖ్యలో భక్తులు వేదపండితులు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

**మోతీనగర్ శ్రీశృంగేరి శారద శంకర మఠంలో..** మోతీనగర్ ప్రాంతంలోని శ్రీశృంగేరి జగద్గురు మహాప్రస్థానం, శ్రీశారదాంబ నూతన పంచలోహ విగ్రహ ప్రతిష్ట ఆలయ చతుర్విన్, సతీతమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయంనుంచే శ్రీచంద్రమౌళిశ్వర ఆదిశంకర భగవాత్‌పాదులకు విశేష అలంకారము



కబీర్‌నగర్‌లో శ్రీశ్రీశ్రీ శివరామాంజనేయ విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకంలో జలాదివాసం చేస్తున్న భక్తులు

అర్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీశృంగేరిజగద్గురు మహాప్రస్థానం సియిఓ అడ్మినిస్ట్రేటర్ పద్మశ్రీ డాక్టర్ వీఆర్ గౌరిశంకర్, శాఖాదిపతి శివకుల శ్రీరామచంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు అభినందనీయం

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

ధర్నాచౌక్, మే 12, ప్రభాతవార్త: ప్రజా ప్రభుత్వానిదే పాలనాధికారం అంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గవర్నర్ల రాజకీయ జోక్యం రాజ్యాంగ విరుద్ధం అంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలు ఓట్లు వేస్తే ఎన్నికయిన ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, కాబట్టి నిజమైన అధికారాలు అసెంబ్లీకే ఉంటాయని అన్నారు. రాజ్యాంగానికి లోబడి, పార్లమెంటరీ విధానంలో పరిపాలన సాగిస్తున్న భారతదేశంలో గవర్నర్ల ఇష్టారాజ్యం చెల్లదనే సుప్రీం ఆదేశాలను అనుసరించి, రాష్ట్రాల గవర్నర్లు తమ అధికార పరిధులకు లోబడి నడుచుకుంటే మంచిదని అన్నారు. ఈ తీర్పు సమీప భవిష్యత్తులో రాజకీయ శాస్త్రంలో ఒక పాఠంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించి, కోర్టు తీర్పును గౌరవిస్తుందని భావిస్తున్నామన్నారు.



పదవ తరగతి పరీక్షలో పాసైన విద్యార్దినికి మిఠాయి తినిపిస్తున్న జి.జి.వై.ఎఫ్.చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్

### విద్యారంగంలో రాణిస్తే సమాజంలో గుర్తింపు

బేగంబజార్, మే12 ప్రభాతవార్త: గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన బాలికలకు గడ్డం గంగాధర్ ఫౌండేషన్‌చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ మిఠాయిలను తినిపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముమ్ముందు బాలికలదే భవిష్యత్తు అన్నారు. బాలికలు విద్యారంగంలో రాణిస్తే సమా జంలో మరింత గుర్తింపు పొందుతారన్నారు. మదురైకి చెందిన పూర్ణసుందరి అంధురాలైనప్పటికి నిరాశ చెందకుండా(ఐఎఎస్)సాధించి అందరికి ఆద ర్శంగా నిలిచిందన్నారు. కంటిచూపు లేకున్నప్ప టికి పట్టుదలతో విద్యను అభ్యసించి ఏకంగా ఐఎఎస్ సాధించడం గొప్పవిషయమన్నారు. తల్లిదండ్రులు ఎన్ని కష్టాలు వచ్చిన ఉన్నత విద్యను చదివించాలని కోరారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**కార్పొరేటర్ బన్నాలగీత ప్రవీణ్ ముదిరాజ్**



స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్న కార్పొరేటర్ కార్పొరేటర్ బన్నాల

నాచారం, మే 12 ప్రభాతవార్త: విద్యార్థులు క్రీడల్లో రాణించి తెలంగాణ క్రీడా ఖ్యాతిని చాటిచెప్పాలని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాలగీత ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో జోనల్ స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపును ఏర్పాటు చేశారు. పోటీలో విజేతలకు కార్పోరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కార్పోరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, గేమ్స్ ఇన్స్‌పెక్టర్ వెంకట్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**సాయిరాంనగర్‌లో సీసీరోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పోరేటర్**

సాయిరాంనగర్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పోరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, వర్క్ఇన్స్‌పెక్టర్ కేదార్, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, శ్యామ్, శివ,బాలుతో పాటు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు కందుకూరి వెంకటేశ్వర్లు, సీతారాం చారి, అశోక్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

### నేడు వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమజ్జయంతి

చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త: వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమజ్జయంతి వేడుకలను శనివారం వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, మాచర్ల దేవనాథం వివరించారు. ఉదయం ఏడున్నరకు మన్యుసూక్తపూర్వక, పంచామృత, సింధూర అభిషేకం, అర్చన, ఆకుపూజ, వడమాల పూజలు, విశేష పూజలుంటాయన్నారు.

## పాత నేరస్థులకు నెల రోజులు జైలు

చార్మినార్, మే 12 ప్రభాతవార్త : పాతబస్తీ కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇద్దరు పాత నేరస్థులకు న్యాయస్థానం నెల రోజుల పాటు జైలు శిక్ష విధించింది.కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య కథనం ప్రకారం.. బసారత్ నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ షెహనవాజ్ (23) ప్రైవేట్ ఉద్యోగి,తాడ్‌బన్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్లా ఖాలీద్ (23) ప్రైవేట్ వా ్యపారి.పాత నేరస్థులైన షెహనవాజ్,ఖాలీద్‌లపై కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్‌లో అనుమాన రౌడీషీటర్ల కేసులు నమోదై ఉన్నాయి.కాగా వీరిద్దరూ జహానుమాలో అనుమానస్పదంగా తచ్చాడుతుండగా పోలీసులకు పట్టుబడ్డారు.ఇద్దరు పాత నేరస్థులను పోలీసులు కోర్టులో హాజరు పరచగా కోర్టు వారికి 30 రోజుల పాటు జైలు శిక్ష విధించిందని ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య తెలిపారు.ఈ కేసును కాలాఫత్తర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కార్మికులు, నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహనీయుడు నాయిని: హోంమంత్రి

ధర్నాచౌక్, మే 12, ప్రభాతవార్త: కార్మికులు, నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహనీయుడు నాయిని నరసింహారెడ్డి అని హోం మంత్రి మహమూద్ అలీ గుర్తు చేశారు. శుక్రవారం నాయిని నరసింహారెడ్డి జయంతి సందర్భంగా లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆరు రోజుల నుండి నిర్వహించిన క్రికెట్ లీగ్–2 ఫైనల్ మ్యాచ్ ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిధులుగా మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాసయాదవ్‌లు హాజరై విజేతలకు కప్, లక్షరూపాయల నగదు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో కేసీఆర్‌కు కుడి భుజంగా ఉండి, నాయిని ముందుండి పోరాటం చేశారని గుర్తు చేశారు. నాయిని స్ఫూర్తితో ఆయన బాటలో కార్మిక సంక్షేమమే ధ్యేయంగా నాయిని అల్లుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి సేవలు అందించటం అభినందనీయమని కొనియాడారు. తెలంగాన తొలి, మలి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన దివంగత నేత నాయిని నరసింహంరెడ్డి తెలంగాణ తొలి హోం శాఖా మంత్రిగా ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. నాయిని సేవలను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం ఆయన జయంతి సందర్భంగా క్రికెట్ లీగ్‌లు నిర్వహించటం అభినందనీయమని నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు వి.సమతారెడ్డి,



నాయిని నరసింహారెడ్డి క్రికెట్ లీగ్‌లో గెలుపొందిన సభ్యులకు కప్ అందచేస్తున్న హోం మంత్రి

ఉపాధ్యక్షులు నాయిని దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరెడ్డిలను వారు అభినందించారు. నాయిని నరసింహారెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు ఉన్నారని, ఆయన ఎప్పటికీ చిరస్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కల్వగోపి, బల్లెకారి రమేష్, రాములు, డేవిడ్, నేత శ్రీనివాస్, సిరిగిరి శ్యాం, సిద్దిక్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భోజగుట్టలో అసంపూర్తిగా ఉన్నటువంటి డబుల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేయాలి



మాట్లాడుతున్న చాట్ల చిరంజీవి

మెహిదీపట్నం, మే 12, ప్రభాతవార్త : బోజగుట్టలో అసంపూర్తిగా ఉన్నటువంటి డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులను పూర్తిచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని బీఎస్పీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చాట్ల చిరంజీవి అన్నారు. అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకుల వర్గపోరు, బిజెపి నాయకులు ఆడుతున్న నాటకాలతోనే బోజగుట్టలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. బిఎస్పీ నాంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కె.చింతలయ్య ఆధ్వర్యంలో బోజగుట్టలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించి స్థానికులు పడుతున్న అవస్థలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చాట్ల చిరంజీవి మాట్లాడుతూ..బోజగుట్టలో ఎంతో మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని, వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి గుడిసెలను ఖాళీ చేయించి సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు డబుల్ బెడ్‌రూం పనులు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. గుడిసెలను ఖాళీ చేసిన పేద ప్రజలు అద్దెరూముల్లో ఉంటూ అద్దె చెల్లించలేని పరిస్థితుల్లో అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులు నాసిరకంగా ఉన్నాయన్నారు. బిజెపి దొంగనాటకాలాడుతూ పేద ప్రజలకు పట్టాలు ఇప్పిస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. స్థానికంగా ఉన్నటువంటి నాయకుల స్వార్ధ ప్రయోజనాల కోసం పేద ప్రజలను రోడ్డున పడేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవతీసుకొని డబుల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తి బోజగుట్ట వాసులకు అందజేయాలని, లేకుంటే బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట బిఎస్పీ హైదరాబాద్ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వినోద్ స్థానిక నాయకులు బాలయ్య, యాకయ్య, నరేష్ పర్వతాలు, మాణిక్యం బోజగుట్ట వాసులు ఉన్నారు.

## యాదవులను కించపరిచేలా మాట్లాడిన రేవంత్‌రెడ్డిని టిపిసిసి అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి

చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త: యాదవ సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతినే విధంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం శోచనీయమని బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ అన్నారు. యాదవులకు సంబంధించే పనులను కించపరిచే విధంగా మాట్లాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బాగ్‌లింగంపల్లిలోని బిఆర్‌టియు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి కులవృత్తులను ప్రోత్సహించాల్సిందిపోయి, ఆ వృత్తులను కించపరిచే విధంగా మాట్లాడడం ఎంతవరకు సబబు అని, వెంటనే యాదకుల పట్ల మాట్లాడిన అంశాలను వెనక్కి తీసుకోవాలని, అంతేకాకుండా యాదవ సమాజానికి వెంటనే క్షమాపణలు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై వివిధ రకాలుగా మాట్లాడిన మాటలు అభ్యంతరకరమైనవని, యాదవులంతా నిజాయితీపరులనే విషయం అనే రాజకీయ పార్టీలోని పెద్దలు చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.


వరికొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిఎస్‌ఓ వనజాత

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డిఎస్‌ఓ

### -కేంద్రం నిర్వాహకురాలిపై అక్షింతలు

**వార్త ప్రభావం**

**సంగారెడ్డి,మే 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వరి కొనుగోలు కేంద్రంలో సామాన్య రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభాతవార్త ఈ నెల 12న కొనుగోలు కేంద్రంలో రైతులతో చెలగాటం, రికమండేషన్ ఉంటే మ్యాచర్ లేకున్నా కొనుగోలు, పలుకుబడి లేకుంటే వారాల తరబడి నిరీక్షన శీర్షికతో సమస్యను వెలుగులోకి తేగా స్పందించిన సివిల్ సప్లై డిఎస్‌ఓ వనజాత శుక్రవారం వరికొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రం వద్ద రైతులతో డిఎస్‌ఓ పలు విషయాలపై ఆరా తీశారు. కేంద్రం నిర్వాహకురాలిపై డిఎస్‌ఓ అక్షింతలు చల్లుతూ మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని నిర్వాహకురాలికి హెచ్చరించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతుల పట్ల మర్యాదగా మసులుకోవాలని, వర్షాలు కురిస్తే రైతులకు టాపర్లు అందించాలని నిర్వాహకురాలికి సూచించారు. డిపిఎం జయశ్రీ, ఏపియం శ్రీలక్ష్మి, రైతులు ఉన్నారు.

## 14న విశ్వానందగిరి మహారాజ్‌కు పట్టాభిషేకం

### -హద్నూర్‌లో ప్రారంభమైన పూజలు

**న్యాల్‌కల్, మే 12, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విశ్వానందగిరి మహారాజ్‌కు పట్టాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు) అన్నారు. 14వ తారీఖు పట్టాభిషేకం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈ నెల 12వ తారీఖున హద్నూర్ ఆశ్రమంలో ఉదయం 8 గంటలకు గణపతి స్వస్తి పుణ్యాహవాచనం, మంటపారాధన, గోపూజ, ఆశ్రమానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసినట్లు ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తెలిపారు. ఈ నెల 13న అవాహిక దేవతా మంటపారాధన, రుద్రహోమం, భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. 14న ఉదయం 8 గంటలకు రుద్రహోమం, పూర్ణాహుతి, ధర్మసభ మహారాజ్‌కు పట్టాభిషేకం కార్యక్రమం ఉంటుందన్నారు. పట్టాభిషేకం కార్యక్రమానికి కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాలోని ఆయా మఠాల పీఠాదిపతులు హాజరవుతున్నట్లు వివరించారు.

## పేదింటి ఆడపడుచు పెళ్లికి సర్పంచ్ ఆర్థిక సహాయం

**కంగ్టి, మే 12, ప్రభాతవార్త:** ముకుందనాయక్ తండాలో జరిగిన పెళ్లిలో పెళ్లికూతురుకు గ్రామ సర్పంచ్ సురేఖ వెంకట్ రాథోడ్ ఆర్థిక సహాయం అందచేశారు. తండా ఆడపడుచుల పెళ్లిలకు గ్రామ సర్పంచ్ తన వంతుగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేస్తూ వస్తున్నారు. ఇందులోబ భాగంగా తండాకు చెందిన జావవ్ విఠల్ నాయక్ బికినీ బాఇ కుమారుడు జయంత్ వివాహానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

**మనూర్, మే 11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో గ్రామ మాజీ సర్పంచ్ సంజీవ్ కుమారుడి వివాహానికి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరైనారు. శుక్రవారం జరిఇన వివాహ వేడుకల్లో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి నూతన వధువరులను ఆశీర్వదించి సంజీవ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, నాయకులు విఠల్‌రావు పాటిల్, బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్‌లు ఆనంద్, దత్తు బిరేదార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో..**

**సదాశివపేట, మే 12, ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మునిపల్లి భీమ్‌రాజు సోదరుడి వివాహం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూరు నగేష్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి భీమ్‌రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## పంట కోత ప్రయోగాలను పరిశీలించిన సిపీఓ నిరంజన్‌రావ్

**కొడంగల్,మే 12ప్రభాతవార్త**

కొడంగల్ మండల పరిధిలోని నాగారం గ్రామంలోని ఊరడి చిన్న నర్సిములు పొలంలో జరిగిన వరి పంట కోత ప్రయోగంలో సిపీఓ నిరంజన్‌రవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పంట కోత ప్రయోగం ద్వారా పంట దిగుబడి అంచనా వేయవచ్చని తెలిపారు.5'5 మీటర్ల ప్లాట్‌లో జరిగిన ప్రయోగంలో ఊరడి చిన్న నర్సిములు పొలంలో 20 కిలోలకు 710 కిలో గ్రాములు,ఊరడి నడిపి నర్సిములు పొలంలో 10 కిలోలకు 480 గ్రాములు దిగుబడి వచ్చినట్లు పేర్కొన్నారు.ప్రస్తుత యాసంగికి పోయిన సంవత్సరం యాసంగికి దిగుబడి 20 నుంచి 25శాతం తగ్గినట్లుగా గుర్తించినట్లు తెలిపా రు.అధిక దిగుబడుల కోసం నేల అనుకూలతలు బట్టి వ్యవసాయాధికారుల సూచనలు,సలహాలు పాటించి సరైన రకాలను సాగు చేయాలని సూచిం చారు.కార్యక్రమంలో తాండూర్ డివిజన్ ఉప గణాంకాధికారి రాములు ,మండల ప్రణాళిక గణాంక అధికారి రాజేందర్‌రెడ్డిలతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో ఘనంగా విగ్రహావిష్కరణ

**తలకొండపల్లి మే12,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్స వాలు శుక్రవారం ముగిశాయి.ముగింపు కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరైనారు.దేవాలయం సమీపంలో యజ్ఞాలు పెద్ద ఎత్తున నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు.తలకొండపల్లి జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో తమ ఉప్పల ట్రస్ట్ నిధులతో సొంతంగా 2 కోట్ల రూపాయలతో వెచ్చించి తలకొండపల్లి గ్రామంలో ఉన్న పురాతన లక్ష్మి నరసింహస్వామి దేవాలయాన్ని పునః ప్రారంభించారు. దేవాలయంలో నూతనంగా విగ్రలక్ష్మీ నరసింహ స్వామి ఆంజనేయ స్వామి విగ్రహాలను ఏర్పాటు చేశారు.దేవాలయం సమీపంలోని శివలింగాన్ని ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారు.దేవాలయంలో కళ్యాణ మండపం భోజనం శాల తదితర అవసరాల నిమిత్తం భక్తులకు సొంతంగా నిధులు వెచ్చించి ఉప్పల వెంకటేష్ నిర్మిం చారు.శుక్రవారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముఖ్యఅతిథులకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. వేద పండితులతో మంత్రాచోరణతో విగ్రహాలను ఆవిష్కరించారు.

### మదర్స్ డే వేళ ఆదర్శవంతమైన బహుమతిగా బాదం

మదర్స్‌డే వేళ ఆదర్శవంతమైన బహుమతిగా బాదం నిలుస్తుంది. గుండె ఆరో గ్యానికి తోడ్పడే సామర్థ్యం దీనిలో ఉంది. దీనితోపాటు బాదం, మధుమేహం బరువు నిర్వహణ నుంచి చర్మ ఆరోగ్యానికి ప్రోత్సహించడం వరకు ఇతర ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. ఈ సందర్భంగా న్యూట్రిషన్ వెల్నెస్ కన్సల్టెంట్ షిలా కృష్ణస్వామి మాట్లాడుతూ తమ కుటుంబాల సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చే తల్లులు తరచుగా తమ ఆరోగ్యాన్ని పట్టించుకోరన్నారు. అందువల్ల బాదం వంటి సులభమైన పోషకరమైన ఆహారాలను వారి ఆహారంలో చేర్చడం చాలా ముఖ్యమన్నారు. బాదం పప్పును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్లహానికరమైన ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయని ఆరోగ్యకరమైన ఆహారంతో కలిసి రక్షిత హెచ్ డీఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించవచ్చని అధ్యయనాలు చూపిస్తున్నాయి.


క్రీడలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మండల ప్రత్యేక అధికారి

## చీఫ్ మినిస్టర్ క్రీడలపై ప్రత్యేక అధికారి సమీక్ష

**మనూర్, మే 12, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తారీఖు నుంచి 17వ తారీకు వరకు మండల కేంద్రమైన మనూర్‌లో నిర్వహించే చీఫ్ మినిస్టర్ టోర్నమెంట్‌పై శుక్రవారం మండల ప్రత్యేక అధికారి హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మండల అధికారులతో సమీక్షించారు. సమీక్షలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఆయా శాఖల అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొనగా క్రీడలు విజయవంతంగా ముగిసేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన పద్దతులపై చర్చించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 15 సంవత్సరాల వయసు నిండి 36 సంవత్సరాల లోపు వయసు గల క్రీడాకారులు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనవచ్చున్నారు. ఈ నెల 15వ తేదీన మనూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని వెంకటేశ్వర్లు సూచించారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ఈ నెల 22న జరిగే జిల్లా స్థాయిలో పోటీల్లోపాల్గొనే అవకాశం ఉంటుందని, క్రీడాకారులు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని వెంకటేశ్వర్లు క్రీడాకారులకు సూచించారు.

## సిఎం టోర్నమెంట్‌పై ఎంపిపి సమీక్ష


సిఎం టౌర్నమెంట్‌పై సూచనలు చేస్తున్న ఎంపిపి గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, మే 12, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తారీఖు నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే చీఫ్ మినిస్టర్ టౌర్నమెంట్‌పై శుక్రవారం ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ రన్నింగ్, లాంగ్‌జంప్, హై జంప్ పోటీలు నిర్వహిస్తారని, మండల స్థాయి క్రీడాపోటీల్లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన క్రీడాకారులు (15 నుంచి 36 సంవత్సరాల వయసులో గల వారు) పోటీల్లో పాల్గొని తమ క్రీడానైపుణ్యాన్ని చాటుకోవాలన్నార. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 13న తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రీడా పోటీలు రంజోల్ గ్రామంలోని బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి కొనసాగుతాయన్నారు.

## ప్రతిభగల విద్యార్థులను సన్మానించిన వైస్ చైర్మన్


విద్యార్థులను సన్మానిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్

**సదాశివపేట, మే 12, ప్రభాతవార్త:** ఇటీవల విడుదలైన 10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో ఉత్తమ జిపిఏ సాధించిన విద్యార్థులను మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పద్మ శాలి గొల్లకేరికి చెందిన నాగారపు ధరణి 10లో 9.8, బిజ్జ సాయి పార్థివ్ 9.5 జిపిఏలు సాధించగా వైస్ చైర్మన్ చింత గోపాల్, పద్మశాలి దైవం అధ్యక్షులు గుజ్జం ఆంజనేయులులు విద్యార్థుల ఇండ్లకు చేరుకని విద్యార్థులు అభినందించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మధునాల నర్సింలు చింత ఆనంద్, కె సుభాష్, బిట్ల ప్రేమ్‌కుమార్, నరేష్ చింత ఆదర్శ్, గంజి అంబదాస్,గుజ్జరి నర్సింలు, విజయ్‌కుమార్, చిల్కపల్లి ప్రకాష్, గాజుల శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మిర్జాపూర్ పిహెచ్‌సిలో అంతర్జాతీయ నర్స్ దినోత్సవం


నర్స్‌డేను పుర్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

**న్యాల్‌కల్, మే 12, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అంతర్జాతయ నర్స్ దినోత్సవాన్ని ఆస్పత్రి వార్గలు ఘనంగా జరుపుకున్నారు. ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను నర్సుల కట్ చేసి సంబరాలు జరుపుకుని ఒకిరికి ఒకరు కేక్‌తో నోటిని తీపిచేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆస్పత్రి డాక్టర్ నృపెన్ చక్రవర్తి, డాక్టర్ రాంజీరావు, పిహెచ్ఎన్ శామల, హెడ్ నర్స్ శంకరమ్మ, నర్సులు పాల్గొన్నారు.

## 700కి.మీ కు చేరిన భట్టి విక్రమార్క పాదయాత్ర

**శంషాబాద్ మే12,ప్రభాతవార్త :**

తెలంగాణ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు మధిర శాసనసభ్యుడు మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి 700 కిలోమీటర్లు పూర్తి అయి న సందర్భంగా శంషాబాద్ శివారులలో ఆయన చేత పార్టీ నాయకులు కేక్ కట్ చేయించారు.పీపుల్స్ మార్చ్ హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం రామాంజపురం సమీపంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదరినశ బుర్రజ్ఞానేశ్వర్ యాదవ్ శంషాబాద్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ సమక్షంలో భట్టి విక్రమార్క కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.


చినిగేపల్లిలో భవాని మాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజల దృశ్యం

## చినిగేపల్లిలో భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన

**న్యాల్‌కల్, మే 12, ప్రభాతవార్త:** మండలంలోని చినిగేపల్లి గ్రామంలో శుక్రవారం భవాని మాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు భక్తశ్రద్దలతో వేద మంత్రాలు మధ్య ఘనంగా కొనసాగాయి. గ్రామంలో కొత్తగా నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజలు మహాయోగిని జగదీశ్వరి మాత, సకల మత స్థాపిత సద్గురువు కాశీనాథ్ బాబ నేతృత్వంలో వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం అమ్మవారి విగ్రహాన్ని అందంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్టించుకుని భజనలు చేస్తూ గ్రామంలోని పురవీదుల గుండా ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. గ్రామానికి చెందిన మహిళలు బోనాలతో గ్రామంలో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామం నుంచి అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు, వలస వెళ్లిన గ్రామస్థులు తమ పిల్లాపాపలతో గ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో సందడి నెలకొంది.

## ఐదేళ్లు పూర్తి చేసుకున్న రైతు బంధు : ఆత్మకూరు నగేష్

**సదాశివపేట, మే 12, ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయ పెట్టుబడుల కోసం అవస్థలు పడకూడదన్న సదుద్దేశ్యంతో ప్రారంభించిన రైతు బంధు పథకం ఐదేండ్లు దిగ్విజయంగా పూర్తి చేసుకుందని బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఆత్మకూరు నగేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేఖరులతో నగేష్ మాట్లాడుతూ రైతు బంధుతో రాష్ట్రంలోని రైతులు పెట్టుబడి సాగుకు ఉపయోగపడినట్లు గుర్తు చేశారు.65వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయంగా అందించిందన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న రైతు బంధు పథకాన్ని అమెరికాలోని యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ కితాబు ఇచ్చినట్లు గుర్తు చేశారు. భారత దేశంలోనే ఏ రాష్ట్రంలోను ఇలాంటి పథకాలు అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంటల సాగుకు పెట్టుబడి కోసం ఎకరానికి 5వేల రూపాయలు అందిస్తూ ఆదుకోవడమే కాకుండా సెంటు భూమి ఉన్న రైతులు తిరిగిరాని లోకాలకు చేరిపోతే పక్షం రోజుల్లోనే ఆ కుటుంబానికి ఏకంగా 5 లక్షల రూపాయలు అందించి కుటుంబ సభ్యులు కష్టాలు పడకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు.

## సొంత నిధులతో దేవాలయాల నిర్మాణాలు

### - పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**గుమ్మడిదల, మే 12, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరిలో దేవభక్తిని పెంపొందించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సొంత నిధులతో దేవాలయాలు, చర్చిలు, మసీదులు నిర్మిస్తున్నామని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి, వీరన్నగూడెం గ్రామాలలో సొంత నిధులతో నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, నల్లపోచమ్మ తల్లి, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో అన్ని మతాలకు చెందిన ప్రార్థన స్థలాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అనంతరం బొంతపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఆశీర్ఖానా పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, జడ్పీటిసి కుమార్‌గౌడ్, గ్రామ సర్పంచ్ నవీన శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జహీరాబాద్, మే 12, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బైపాస్ రోడ్డులో కల్వరి టెంపుల్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ పరమేశ్వర్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తు తెలియిన వ్యక్తి (60 సంవత్సరాల వయసు వరకు)ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడన్నారు. మృతదేహానికి జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మార్చురీలో భద్రపర్చినట్లు పేర్కొన్నారు. మృతదేహన్ని గుర్తిస్తే స్థానిక రూరల్ పోలీసు ఠాణాకు సమాచారం అందించాలని ఎస్ఐ పరమేశ్వర్ సూచించారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలి

**యాచారం, మే 12 ప్రభాతవార్త**

ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని చౌదర్‌పల్లిలో నూతనంగా నిర్మించిన శివాలయ ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. శివాలయం నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ చౌదర్‌పల్లిలో ఎంత పెద్ద శివాలయాన్ని నిర్మించడం అభినందించాల్సిన విషయమని కొనియాడారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక పండుగలు ఎక్కువగా జరుపుతున్నారని గుర్తు చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలన్నారు. శుక్రవారంలో శివాలయం ప్రతిష్టా మహోత్సవాలు ముగిశాయి. ఆఖరి రోజున ధ్వజస్తంభ ప్రతిష్టా ఉత్సవం ఘనంగా జరిగింది. సర్పంచ్ నాయిని నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ ఎడ్ల నర్సింహ, ఎంపిటిసి రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, పిఏసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


క్రీడా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

## క్రీడా స్థలాలను పరిశీలించిన అధికారులు

**కంగ్టి, మే 12, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తారీఖు నుంచి మూడు రోజుల పాటు కొనసాగే చీఫ్ మినిస్టర్ టౌర్నమెంట్‌కై శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు మండల కేంద్రమైన కంగ్టిలోని టిటిడబ్లుఆర్ఎస్ రెసిడెన్సీయల్‌లో స్థలాన్ని పరిశీలించారు. మండల స్థాయిలో జరిగే క్రీడల్లో ఆయా గ్రామాల క్రీడాకారులు పాల్గొనాలన్నారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షురాఉ సంగీత వెంకట్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ జుబేర్ హైమద్, డిఎల్‌పిలో సంజీవరావు తదితరులు ఉన్నారు.

**హద్నూర్‌లో ..**

**న్యాల్‌కల్, మే 12, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న చీఫ్ మినిస్టర్ టౌర్నమెంట్ కొరకు ప్రజాప్రతినిధులు, అధికారులు మండలంలోని హద్నూర్ గ్రామంలో శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. మూడు రోజుల పాటు సాగే క్రీడ ల్లో మండల యువతీ యువకులు పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటు కోవాలన్నారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. క్రీడాకారులు అవకాశానిన సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, డిఎల్‌పిఓ రాఘవరావు, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, ఎం ఈఓ మారుతిరాథోడ్ తదిత రులు ఉన్నారు.

## ధాన్యం సెంటర్‌ను సందర్శించిన ఎంపిపి

### -వడ్లు కొనుగోలు చేయకపోవడంపై అధికారులపై ఎంపిపి ఆగ్రహం

**ఘట్‌కేసర్ రూరల్, మే 12, ప్రభాతవార్త:**

అంకుశాపూర్‌లో రైతుల నుండి గత నెలరోజులుగా వరి ధాన్యా న్ని ఎందుకు కోనుగోలు చేయడం లేదని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. మండలంలోని అంకుశాపూర్ లోని రైతుల వద్ద కోనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ శుక్రవారం సం దర్శించారు. గత నెల రోజుల నుండి వడ్ల కొనుగోలు కేంద్రానికి అధికారులు రావడం లేదని వడ్లు కొనుగోలు చేయడం లేదని రైతులు ఎంపీపీ దృష్టికి తెచ్చారు. వడ్ల కొనుగోలుకు అధికారు లు రావడం లేదని, వడ్ల తేమను పరిశీలించడం లేదని అన్నా రు. వడ్ల కొనుగోలుకు టోకేన్ ఇవ్వలేదని అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నట్లు రైతులు వాపోయారు. ఎంపీపీ సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంట నే వడ్లు కొనుగోలు చేయాలని కోరారు. లేదంటే ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు ఎంపీటీసీ కొమ్మిడి శోభారాణి, నాయకులు పిట్టల రాజు ముది రాజ్, కొమ్మిడి దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నరాయిని చెరువు పనులు ప్రారంభం

**కీసర,మే12,ప్రభాతవార్తః**

నాగారం మున్సిపల్ పరిధిలో ఇటీవల కురుస్తున్న వర్షాల కార ణంగా అన్నరాయని చెరువు పనులను శుక్రవారం చైర్మన్ కౌకు ట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు.అన్నరాయిని చెరువు నుండి రాంపల్లి చెరువు వరకు నాలాను హిటాచితో శుభ్రపరుచుటకు పనులను ప్రారంభించినట్లు చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్, మున్సిపల్ డిప్యూటి ఇంజనీర్ సుదర్శన్,రఘు,సానిటరి ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి,కౌన్సిలర్లు, ఎన్విరల్ మెంటల్ ఇంజనీర్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి క్రీడాక్రస్ పోటీలకు దరఖాస్తు చేసుకోండి

**పూడూరు, మే 12, ప్రభాతవార్త :**

2023 స్వత్సరానికిగాను పూడూరు మండల కేంద్రంలో ఈనె ల 15, 16,17వ తేదీలలో నిర్వహించే ముఖ్యమంత్రి క్రీడాక్రస్ పోటీలకు ఆసక్తిగల 18నుండి36 సంవత్సరాల మధ్య వయ స్సు క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ ఉమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల స్థాయిలో పుడ్ బాల్,వాలీబాల్, కబడీ,ఖోఖో, హైజంప్,లాంగ్‌జంప్ వంటి క్రీడా పోటీలు ఉంటాయని వివరించారు. ఆసక్తిగల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా,పురుష క్రీడాకారులు ఈనెల 14వ తేదీ,ఆదివారం సాయంత్రంలోపు స్థానిక ఎంపిడిఓ కార్యా లయంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని,ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు.

## ఎన్కెపల్లిలో ఘనంగా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

**పూడూరు, మే 12, ప్రభాతవార్త :**

పూడూరు మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో శుక్రవారం పలు దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్ర మాలు ఘనంగా జరిగాయి.ధ్వజస్తంభం,బొడ్రాయి పున: ప్రతి ష్ఠ,నవగ్రహ ప్రతిష్ఠ, గ్రామంలో పున: నిర్మించిన మైసమ్మ, ఊర దమ్మ,ఈదమ్మ దేవాలయాల్లో ఆదివారం జరిగే దేవతామూర్తుల ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా మొదటిరోజు భక్తులు భారీ ఎత్తున పాల్గొని,ఊరేగింపు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సర్పంచ్ వనజా వేణుగోపాల్ పాల్గొన్నారు.

## వెంకటయ్యకు దళితరత్న అవార్డు రావడం అభినందనీయం

**పూడూరు, మే 12, ప్రభాతవార్త :** మారుమూల గ్రామానికి చెందిన వెంకటయ్యకు దళితరత్న ఆవార్డు రావడం అభినందనీయమని సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్ పేర్కొన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళితరత్న అవార్డు గ్రహీత వెంకటయ్యను శుక్రవారం పూడూరు మండలంలోని దేవనోనిగూడలో వివిధ గ్రామాల నాయకులు శాలువా,పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల సమాచార హక్కు చట్టం కన్వీనర్‌గా, ప్రజా సేవలో భాగంగా విద్యా,వైద్యం,సామాజిక రంగంలో ప్ర జలను చైతన్య వంతులను చేసినందుకు గుర్తింపుగా ఈ అవార్డులకు గ్రామీణ ప్రాంతానికి చెందిన వెంకటయ్య ఎంపికవ్వడం సంతోషకరమన్నారు.చెన్‌గోముల్ అంబేద్కర్ సంఘం నాయకులు మల్లేశం, జంగయ్య,మనోహర్,క్రిష్ణ,మల్లేష్,నర్సింలు పాల్గొన్నారు.

## బొంరాస్‌పేట్ వైస్ ఎంపిపిగా శ్రావణ్‌గౌడ్ ఎన్నిక

**బొంరాస్‌పేట్,మే 12ప్రభాతవార్త**

బొంరాస్‌పేట్ మండల వైస్ ఎంపీపీగా బొంరాస్‌పేట్ ఎంపీటీసీ శ్రావణ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.శుక్రవారం స్దానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పాండునాయక్ అద్యక్షతన ఏర్పాటు చేసిన మండల ప్రత్యేక ఉపాద్యక్ష ఎన్నిక సమావేశానికి జిల్లా డీపీఓ తరుణ్ కుమార్ హజరైయ్యారు. సమావేశానికి మండలం లోని 11 మంది ఎంపీటీసీలు హజరుకాగా డిపీఓ సమక్షంలో వైస్ ఎంపీపీ ప్రత్యేక ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు.వైస్ ఎంపీపీగా శ్రావణ్‌గౌడ్ పేరును రేగడిమైలారం ఎంపీటీసీ జగదీశ్వర్ ప్రతిపాదించగా తుంకిమెట్ల ఎంపీటీసీ తిరుపతయ్య బలపరిచారు.ఈ క్రమంలో శ్రవణ్‌గౌడ్‌కు మద్దతుగా 11 మంది ఎంపీటీసీలు మద్దతు తెలుపడంతో మండలవైస్ ఎంపీపీగా శ్రావణ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డిపిఓ ప్రకటించారు.

### ఐఐఎఫ్ఎల్‌ఫైనాన్స్ వాట్సప్‌లో వ్యాపార రుణం

ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ త్వరిత అమోదంతోవాట్సాప్‌లో కసమర్లకు రూ. 10లక్షల వరకు వ్యాపార రుణాన్ని అందిస్తుంది. వాట్సాప్‌లో ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ బిజినెస్‌లోన్ అనేది ఎంఎస్ఎంఈ లెండింగ్ పరిశ్రమలో మొట్టమొదటిసారిగా ఈ రకమైన చొరవ తీసుకుంటోంది. రుణ దరఖాస్తుమొదలుకొని డబ్బు ఇవ్వడం దాకా అంతా 100శాతం డిజిటల్‌గా జరుగుంది. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ అన్ సెక్యూర్డ్ లెండింగ్ బిజినెస్ హెడ్ భరత్ అగర్వాల్ మాట్లాడుతూ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వాట్సాప్ ద్వారా సులభమైన పేపర్‌లెస్ అఫర్ల ద్వారా రుణం దరఖాస్తు పంపిణీ సంక్లిష్ట ప్రయాణాన్ని సులభతరం చేసిందన్నారు.

# నిరుద్యోగ మార్చ్‌తో బిఆర్ఎస్ నాయకుల గుండెల్లో రైళ్ళు పరుగులు

## అవకతవకలపై విచారణకు సిద్ధమా : బిజెపి

**సంగారెడ్డి బ్యూరో మే 12,ప్రభాతవార్త:** సంగారెడ్డిలో నిర్వహించిన ఉమ్మడి మెదక్‌జిల్లా నిరుద్యోగ మార్చ్ విజయవంతం కావడంతో బిఆర్ఎస్‌పార్టీ నాయకుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయని బిజెపి సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, పటాన్‌చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్‌లు అన్నారు. శుక్రవారం సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ర్యాలీలో నిరుద్యోగులు, యువకులు స్వచ్ఛందంగా వచ్చి కార్యాక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు.టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రం లీకేజి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూంటే దానిపై స్పందించకుండా, బాద్యులను రక్షించే పనిచేస్తూన్నారని అన్నారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మేన్ జనార్ధన్‌రెడ్డి గతంలో జిహెచ్‌ఎంసి కమీషనర్‌గా పనిచేసిన కాలంలో అవినీతికి పాల్పడ్డాడని అరోపించారు.రాష్ట్రప్రభుత్వం బాద్యతరహిత్యాం వల్ల రాష్ట్రంలోని నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తున్నామని, దానికి సమాదానం ఇవ్వాల్సిన ప్రభుత్వం మౌనంగా ఉండటంఏమిటని ప్రశ్నించారు.రాష్ట్రంలోని ప్రజలకు అన్యాయం జరుగుతుంటే ప్రతిపక్షంగా ప్రశ్నించే బాద్యత తమపై ఉందని అన్నారు. ఇద్దరు దలిత ఎమ్మెల్యేలు ఉన్నారు. దళితున్ని సిఎం చేస్తాఅని హామీ ఏమైందని ఎప్పడైన అడిగినావా,నీకు సిగ్గుందా అని ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌ను ప్రశ్నించారు నందీశ్వర్‌గౌడ్, దళీతులకు మూడు ఎకరాల భూమీ, దళితులందరికి దళితబందు ఇచ్చిండా, ఇవ్వమని ఎప్పుడైన సిఎంని అడిగినవా అని ప్రశ్నించారు.నీకు నీ తమ్ముని కి, ప్రభుత్వ భూములు ఎక్కడ కనిపిస్తే అక్కడ అక్రమించుకోవడం తప్ప వేరే పనిలేదని ఆరోపించారు.ప్రజల సమస్యలను ఎప్పుడైన సిఎం దృష్టికి తీసుకెళ్ళినవా అని ప్రశ్నించారు నందీశ్వర్‌గౌడ్.మీరు భూబకాసురులుగా మారరని అన్నారు.సంగారెడ్డి ఎమ్మెల్యే ఎప్పుడు ఎంప్రకటన చేస్తాడో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. ఆయన కాగితం పులి అని అన్నారు.రాజకీయాలో బూతుమాటలకు సిఎం కెసిఆర్ హెడ్‌మాస్టర్ అని అన్నారు. బూతుపురాణం మొదలుపెట్టింది కెసిఆరేనని దుయ్యబట్టారు. సంగారెడ్డి చుట్టు పక్కల రెండువందల ఎకరాల అసైన్డ్ భూములను బిఆర్ఎస్ నాయకులు కబ్జాపెట్టారని రాజేశ్వర్‌రావు దేశ్‌పాండె ఆరోపించారు.దీనిపై సిట్టింగ్ జడ్జీతో విచారణకు సిద్ధమా అని ప్రశ్నించారు.సిఎం తుపాకి రామునిలాగా పూటకోవేశం వేస్తూన్నాడని ఆరోపించారు. సమావేశంలో గోదావరి అంజిరెడ్డి, పాపయ్య అంబదాసు, దాసు, నాగరాజు,వీరన్న,ఎల్లయ్య, మానిక్‌రావు, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు